

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 10 ఫిబ్రవరి 2024



## రాష్ట్రాన్ని బిర్యానీ ప్లేట్ లా చేసి వైసీపీ నాయకులు మింగేస్తున్నారు




★ గంజాయికి కేరాఫ్ గా రాష్ట్రాన్ని తయారు చేశారు
★ మాడుగుల ప్రాంతంలో 6 రిజర్వాయర్లు ఉన్నా రైతుల కష్టాలు తీరడం లేదు
★ గుంతల రోడ్లతో ప్రజల ప్రాణాలు పోతున్నాయి
★ రాష్ట్రంలో దిగజారిపోయిన లా అండ్ అర్డర్ ను సరిచేస్తాం
★ మాడుగుల నియోజకవర్గం ఆత్మీయ సమావేశంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు

శతఘ్ని న్యూస్: '2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు.... వచ్చేది మన ప్రభుత్వమే మన ప్లేట్ లో బిర్యానీ మనమే తిందామని జగన్ చెప్పారు. చెప్పినట్లుగానే రాష్ట్రాన్ని బిర్యానీ ప్లేట్ ను చేసి వైసీపీ నాయకులు మింగేస్తున్నార'ని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు గారు అన్నారు. రానున్న ఎన్నికల్లో వాళ్లను గద్దె దించకపోతే సొంతం మింగేస్తారని చెప్పారు. శుక్రవారం మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ "మాడుగుల నియోజకవర్గంలో రైవాడ, పెద్దేరు, తారకరామ, పాలగెడ్డ, గొర్రిగెడ్డ, ఉరకగెడ్డ.. ఇన్ని రిజర్వాయర్లు ఉన్నా రైతుల సాగునీటికి ఎప్పుడూ కష్టాలే. కాలువలు అధ్వానంగా వుండడంతో ఆయకట్టుకు పూర్తి స్థాయిలో నీరు అందక రైతులు ఇబ్బందిపడుతున్నారు. ఆధునికీకరణ, మరమ్మతు పనుల కోసం ఏటా అధికారులు ప్రతిపాదనలు పంపించడం, ప్రభుత్వం మొండి చేయి చూపడం ఆనవాయితీగా మారింది. నియోజకవర్గవ్యాప్తంగా రోడ్లు అధ్వాన్నంగా మారాయి. ప్రతి రోజు ఎక్కడో ఒక చోట యాక్సిడెంట్ జరిగి ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

★ మాఫియా ప్రభుత్వం

గంజాయ్ స్మగ్లింగ్ కు నియోజకవర్గం కేరాఫ్ గా మారింది. దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా వాటి మూలాలు మన రాష్ట్రం వైపు చూపిస్తున్నాయి. యువతను మత్తు పదార్థాలకు బానిసలు చేస్తున్నారు. ఏ ప్రభుత్వం అయితే మత్తు పదార్థాలకు సహకరిస్తోందో ఆ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కాదు... మాఫియా ప్రభుత్వం. నియోజకవర్గంలో నాయకులు కబ్జాలు చేయడానికి స్థలాలు దొరుకుతున్నాయి కానీ డిగ్రీ కాలేజ్ నిర్మించడానికి ఏళ్ల తరబడి స్థలం దొరకడం లేదు.

★ ఉప ముఖ్యమంత్రి గారూ... మీరు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

స్థానిక ఎమ్మెల్యే శ్రీ బూడి ముత్యాల నాయుడు ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఎన్నికల ముందు ఆయన అనేక హామీలు ఇచ్చారు. నియోజకవర్గవ్యాప్తంగా అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను బాగు చేస్తామని చెప్పారు. నాలుగున్నరేళ్లు అవుతున్నా ఆ హామీని నెరవేర్చలేదు. రేపు ఆయన ఓట్లు అడగడానికి మీ ఇంటికి వస్తారు. వస్తే ఏం చేశారని మీకు ఓట్లు వేయాలని కాలర్ పట్టుకొని అడగండి. వైసీపీ నాయకులకు అహంకారం తలకెక్కింది. ఎన్నికల ముందు డబ్బులు ఇస్తే ప్రజలే ఓట్లు వేస్తారని భ్రమలో ఉన్నారు. వైసీపీకి తలెక్కిన ఆ అహంకారాన్ని కిందకు దించాలంటే ఒకే ఒక శక్తి వల్ల సాధ్యమవుతుంది. అదే ప్రజా శక్తి. ప్రజలు రోడ్ల మీదకు వచ్చి యుద్ధాలు, ధర్నాలు చేయనక్కర్లేదు. జనసేన-టీడీపీ కూటమిని గెలిపిస్తే చాలు. ప్రజల జీవితాల్లో తప్పక మార్పు వస్తుంది.

★ నిజాయతీగల పోలీసులను ముందు వరుసలో నిలబెడతాం

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి దారుణంగా తయారైంది. పోలీసుల చేతులు కట్టేశారు. కళ్లు మూసేశారు. నాయకులు చెప్పింది రోబోల్లా చేయడం తప్ప పోలీసులు ఏం చేయలేకపోతున్నారు. రాష్ట్రంలో ఈ నాలుగున్నరేళ్లలో 35 వేల మంది మహిళలు, ఆడబిడ్డలు మిస్సింగ్ అయ్యారు. అందులో దాదాపు 25 వేల మంది ఆచూకి ఇప్పటికీ తెలియడం లేదు. వాళ్లు బతికున్నారో... చనిపోయారో... ఆర్గాన్ మాఫియా ఎత్తుకెళ్లిందో ఎవరికీ తెలియదు. వచ్చేది జనసేన- టీడీపీ ప్రభుత్వమే. శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రభుత్వంలో కీలక భూమిక పోషిస్తారు. ఏ స్థాయి వ్యక్తి తప్పు చేసినా తాట తీసి జైల్లో కూర్చోబెడతారు. ముఖ్యంగా నిజాయతీగల పోలీస్ అధికారులను ముందుకు తీసుకొచ్చి గాడితప్పిన లా అండ్ అర్డర్ ను సరి చేస్తారు.

★ డ్యాన్సులు కాదు పోలవరం ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పండి




ఈ నాలుగున్నరేళ్లలో ఇద్దరు నీటిపారుదల శాఖ మంత్రులుగా చేశారు. ఇద్దరినీ నీటిపారుదల శాఖ మంత్రులు అనే కంటే నోటి పారుదల శాఖ మంత్రులు అంటే కరెక్టుగా సరిపోతుంది. డ్యాన్సులు చేయడం ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం తప్ప పోలవరం ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పరు. ఎప్పుడు పూర్తి చేస్తారు అని అడిగితే వెటకారంగా సమాధానాలు చెబుతారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు మారిపోతుంది. సుసంపన్నమైన రాష్ట్రంగా ఎదుగుతుంది. సంక్షేమ పథకాలు కావాలా? రోడ్లు కావాలా? అని ధర్మాన గారు మాట్లాడుతున్నారు. ఏదో వాళ్ల జేబులో డబ్బులు ఫ్రీగా ఇచ్చినట్లు మాట్లాడుతున్నారు. మీరు ఇస్తున్నది ప్రజల సొమ్ము. వాళ్ల సొమ్ము వాళ్లకే ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు మీరు ధర్మకర్తలు మాత్రమే బాసుల్లా ఫీలవ్వొద్దు. వైసీపీ నాయకుల ధన దాహానికి రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. ఎవరైనా కమీషన్లు అడుగుతారు. వైసీపీ నాయకులు ఏకంగా కంపెనీలో షేర్లు అడుతున్నారు. దీంతో పారిశ్రామికవేత్తలు తెలంగాణ, తమిళనాడు వంటి పక్క రాష్ట్రాలకు తమ పరిశ్రమలను తరలిస్తున్నారు. దీంతో మన యువతకు ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి దాపురించింది" అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ముఖ్య ప్రతినిధి శ్రీ సుందరపు వెంకట సతీష్, విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు, పార్టీ అధికార ప్రతినిధి శ్రీ సుందరపు విజయ్ కుమార్, మాడుగుల నియోజక వర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శ్రీ రాయపురెడ్డి కృష్ణతోపాటు నియోజకవర్గ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దివంగత శ్రీ పి.వి.నరసింహరావు సేవలకు సముచిత గౌరవం



శతఘ్ని న్యూస్: మన దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు నాంది పలికిన నాయకుడు దివంగత శ్రీ పి.వి. నరసింహరావు గారు. మన దేశ 9వ ప్రధానమంత్రిగా ఆయన తీసుకువచ్చిన సరళీకరణ విధానాలతో ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవం అయ్యే అవకాశం లభించింది. ప్రధాన మంత్రిగా, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా అందించిన సేవలు అనుపమానమైనవి. ఆ సేవలకు సముచిత గౌరవం ఇస్తూ శ్రీ పి.వి.నరసింహరావు గారికి కేంద్ర ప్రభుత్వం భారత రత్న పురస్కారం ప్రకటించడం ప్రతి తెలుగువాడు సంతోషించదగ్గ అంశమని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో కొనియాడారు. శ్రీ పి.వి.గారు సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతపరచడంతోపాటు దేశ రక్షణ, దౌత్య సంబంధ విషయాల్లో గణనీయమైన విజయాలు సాధించారు. బహు భాషాకోవిదుడైన ఆయన కంప్యూటర్ సంబంధిత అంశాలను సైతం నేర్చుకొన్నారంటే ప్రతి ఒక్కరం ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాలి. విశ్వనాథ సత్యనారాయణ గారి వేయి పడగలు నవలను హిందీలోకి అనువదించి ఆ రచన విలువను అందరికీ పంచారు. ఉన్నతమైన పదవిలో ఉన్నవారికి దేశాభివృద్ధి విషయంలో దూరదృష్టి అవసరం అనడానికి శ్రీ పి.వి.నరసింహరావు గారి సంస్కరణలు, పాలన విధానమే తార్కాణం. ఆయనకు 'భారత రత్న' దక్కడం తెలుగు ప్రజలకు దక్కిన గౌరవంగా అందరం భావించాలి. ఈ సందర్భంలో ఆ మహనీయుడికి మనఃపూర్వక నివాళులు అర్పిస్తున్నాను.

ఇదే సందర్భంలో రైతు బాంధవుడిగా పేరొందిన దేశ ఐదవ ప్రధానమంత్రి దివంగత శ్రీ చౌధురి చరణ్ సింగ్ గారికి 'భారత రత్న' ప్రకటించడం ముదావహం. స్వతంత్ర భారతంలో భూ సంస్కరణల సంబంధిత చట్టాల రూపకల్పనలో శ్రీ చరణ్ సింగ్ గారు ముఖ్య భూమిక పోషించారు. వ్యవసాయ రంగంలో హరిత విప్లవానికి ఆద్యుడైన శాస్త్రవేత్త దివంగత శ్రీ ఎమ్.ఎస్.స్వామినాథన్ గారిని 'భారత రత్న'తో గౌరవించాలని కేంద్రం నిర్ణయించడం ఆనందదాయకం. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధికి, నూతన వరి వంగడాలు సృష్టించడంలో శ్రీ స్వామినాథన్ గారి కృషి అసామాన్యమైనది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశానికి విశిష్ట సేవలు అందించిన మహనీయులను గౌరవించుకొని వారి స్ఫూర్తిని భావి తరాలకు అందించేందుకు రాజకీయ దృక్కోణాలు, పార్టీలు, భావజాలాలకు తావు ఇవ్వకపోవడాన్ని అందరం గుర్తించాలి. శ్రీ నరేంద్ర మోదీ గారికి, కేంద్ర ప్రభుత్వానికి నా అభినందనలు తెలియచేస్తున్నానని జనసేనాని పేర్కొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 10 ఫిబ్రవరి 2024




## మహిషాసురుడు లాంటి జగన్ ను కొట్టాలంటే అందరూ ఏకం కావాల్సిందే




★ వైసీపీని గద్దె దించకపోతే భవిష్యత్తు అంధకారం
★ అధికార పార్టీ నాయకులకు దోచుకోవడంలో ఉన్న శ్రద్ధ.. అభివృద్ధిపై లేదు
★ ఉత్తరాంధ్ర ప్రజల మంచితనాన్ని క్యాష్ చేసుకుంటున్నారు
★ చోడవరం ఆత్మీయ సమావేశంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు

శతఘ్ని న్యూస్: 'ఎంతమంది కలిసి వచ్చినా జగన్ సింగిల్ గానే వస్తాడు అని వైసీపీ వాళ్లు గొప్పగా చెప్పుకొంటున్నారు. మహిషాసురుడు అనే రాక్షసుడిని చంపడానికి అనేక మంది దేవతలు ఏకం కావాల్సి వచ్చింది. ఇప్పుడు ప్రజలను పట్టిపీడిస్తున్న జగన్ అనే మహిషాసురుడుని గద్దె దించడానికి ఎన్ని పార్టీలు కలిసినా తప్పు లేద'ని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు గారు అన్నారు. వైసీపీలో ఉన్న క్రూరమైన, స్వార్ధపరులైన నాయకులను నా జీవితంలో చూడలేదని చెప్పారు. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మా నియోజకవర్గంలో రోడ్లు లేవు.. ఉన్నవన్ని గుంతలే అని మాట్లాడాడు అంటే పాలన ఎంత అధ్వాన్నంగా ఉందో అర్ధం చేసుకోవచ్చని తెలిపారు. శుక్రవారం సాయంత్రం చోడవరం నియోజకవర్గ నాయకులు, జనసైనికులు, వీరమహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ... "ఉత్తరాంధ్ర వెనుకబాటుతనానికి కారణం ఈ ప్రాంత నాయకులే. ఈ ప్రాంతంలో రెండు రకాల మనుషులు ఉంటారు. 99.99 శాతం మంచితనం కలిగిన అమాయకులు. 0.01 శాతం మహాముదుర్లు. ఈ రెండో రకం వాళ్లు నాయకులుగా చెలమణి అవుతూ 99.99 శాతం ప్రజలను దోచుకుంటున్నారు. వీళ్లకు కుటుంబ ఆస్తులను పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ... ఉత్తరాంధ్ర అభివృద్ధిపై లేదు.

### * ప్రాణాలు పోతున్నా పట్టదా?

చోడవరం నియోజకవర్గాన్ని అనేక సమస్యలు వేధిస్తున్నాయి. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలో రెండు రిజర్వాయర్లు ఉన్నాయి. కోనాం, కళ్యాణ లోవ రిజర్వాయర్లు ఉన్నా రైతుల సాగునీటికి ఎప్పుడు కష్టాలే. కాలువలు అధ్వానంగా వుండడంతో ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరు అందక రైతులు ఇబ్బందిపడుతున్నారు. ఆధునికీకరణ, మరమ్మతు పనుల కోసం ఏటా అధికారులు ప్రతిపాదనలు పంపించడం, ప్రభుత్వం మొండి చేయి చూపడం ఆనవాయితీగా మారింది. అలాగే పెద్దేరు వాగు మీద వంతెన కట్టకపోవడంతో ఇప్పటి వరకు నలుగురు ప్రాణాలు కోల్పోయారు. వరుసగా ప్రాణాలు పోతున్నా వైసీపీ నాయకుల్లో చలనం లేకపోవడం బాధాకరం. కోడి, మేక వంటి వాటి ప్రాణాలకు ఎలాంటి విలువ ఇస్తారో మనుషుల ప్రాణాలకు అలాంటి విలువే ఇస్తున్నారు వైసీపీ నాయకులు. చోడవరం సుగర్ ఫ్యాక్టరీపై 24వేల మంది రైతులు, 4 వేల మంది కార్మికులు ఆధారపడి బతుకుతున్నారు. చెరకు పంటకు మద్దతు ధర పెంచాలని రైతులు ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నారు. చోడవరం బస్టాండ్ అభివృద్ధి చేయాలని అడుగుతున్నారు. ఇవన్ని కూడా కొద్దిపాటి మనసు పెడితే పూర్తయ్యే పనులే. కానీ వైసీపీ నాయకులు పట్టించుకోలేదు. కనీసం ఈ ప్రాంతాల్లో మంచి ఆస్పత్రి కూడా లేకపోవడం దారుణం.

### * వైసీపీ పాలనలో అభివృద్ధి పాతికేళ్లు వెనక్కి వెళ్లింది

రాష్ట్రంలో 900 కిలోమీటర్లకు పైగా తీర ప్రాంతం ఉంది. పదేళ్లలో యూరేపియన్ దేశాల్లా మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మేధావులు చెబితే చాలా సంతోషించాను. కానీ వైసీపీ పాలన చూశాకా రాష్ట్ర అభివృద్ధి 25 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయింది. పారిశ్రామికవేత్తలను కమీషన్ల కోసం బెదిరించడంతో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోయాయి. పరిశ్రమలు రాకపోవడంతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కరువయ్యాయి. వైసీపీ అధికారంలోకి వస్తే కొండలు, గుట్టలు మింగేస్తారని శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పిన మాటలను నిజం చేస్తూ వైసీపీ పాలన సాగుతోంది. అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో ఏ నియోజకవర్గం తీసుకున్నా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. కనీస మౌలిక వసతులు లేవు. తాగు, సారునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. వైసీపీ నాయకులకు కోట్లు సంపాదించడంలో ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు.


### * శ్రీ పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు శతాబ్దానికి ఒకరు పుడతారు


రాష్ట్రాన్ని ఎంతో మంది నాయకులు పాలించారు. కొంతమంది మాత్రమే ప్రజల గుండెల్లో మిగిలిపోతారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి లాంటి నాయకులు శతాబ్దానికి ఒకరు పుడతారు. సమకాలిక నాయకులు ప్రజలను ఎలా దోచుకోవాలని ఆలోచిస్తుంటే... పవన్ కళ్యాణ్ గారు ఒక్కరే ప్రజలకు తన కష్టార్జితాన్ని పంచుతున్నారు. ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతు కుటుంబాలను ఆర్ధికంగా ఆదుకున్నారు. రెండు రోజుల క్రితం కార్యకర్తల కోసం ఇన్సురెన్స్ కోసం రూ. 3.5 కోట్లు ఇచ్చారు. ఇలా చెప్పుకుంటూపోతే తన కష్టార్జితాన్ని ప్రజల కోసం ఖర్చు చేస్తున్నారు. ఇలాంటి నాయకులు ప్రపంచంలో ఎక్కడ ఉండరు. ఇలాంటి నాయకుడి నాయకత్వాన్ని కాపాడుకోవడం మన బాధ్యత. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన– టీడీపీ అలయన్స్ కు ఒక్క ఛాన్స్ ఇస్తే ప్రజా పాలన ఎలా ఉంటుందో చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గ ఇంఛార్జి శ్రీ పీవీఎస్ఎన్ రాజు, ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ముఖ్య ప్రతినిధి శ్రీ సుందరపు వెంకట సతీష్, విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు, పార్టీ అధికార ప్రతినిధి శ్రీ సుందరపు విజయ్ కుమార్, పార్టీ నేత శ్రీ వి.గంగులయ్యతో పాటు నియోజకవర్గ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటింటికీ సన్న బియ్యం అన్నాడు మోసం చేశాడు!

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం: శ్రీకాళహస్తి మండలం, మద్దిలేడు పంచాయతీలో శుక్రవారం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసైనికులు పూల వర్షంతో, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. పంచాయతీలో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. మరియు ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను, దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో జనసేన ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. ఇంటింటికీ సన్న బియ్యం ఇస్తానని జగన్ మాట ఇచ్చి మోసం చేశాడు అని మహిళలు వాపోయారు, సి. సి. రోడ్లు లేవు, డ్రైనేజ్ కాలువలు లేవు, స్ట్రీట్ లైట్లు లేవని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, ఉపాధ్యక్షుడు కావలి శివకుమార్, నాయకులు చంద్ర, లోకేష్, నితీష్, వినోద్, రవి కుమార్ రెడ్డి, జ్యోతి రామ్, లక్ష్మి, రాజ్య లక్ష్మి, కవిత, శారద, పేట చిరంజీవి, హేమంత్ గౌడ్, రాజేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.








# అధికార మార్పిడి జరగాలని, జనసేన-టిడిపి సంకీర్ణ ప్రభుత్వం రావాలని శ్రీ రాజశ్యామల యాగం: బొర్రా



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి, జనసేన టిడిపి సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, అధికార మార్పిడి జరగాలని పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవ్వాలని గత ఐదు రోజులుగా చేస్తున్న శ్రీ రాజశ్యామల యాగం నేటితో ముగిసిందని జనసేన సత్తెనపల్లి సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు తెలిపారు. ఈ నెల 5వ తారీఖున నకరికల్లు మండలం చేజెర్ల కపోతేశ్వరాలయంలో జరిగిన శ్రీరాజశ్యామల యాగం. గర్నేపూడి నుండి చేజర్ల వరకు సాగిన పాదయాత్ర అనంతరం యాగాన్ని ప్రారంభించిన బొర్రా. చివరి రోజు యాగంలో ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన జనసేన నాయకులు భారీగా పాల్గొన్నారు. పదివేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించామని బొర్రా తెలిపారు. ఈ రాజ్యసభ యాగం ముగిసిన అనంతరం బొర్రా వెంకట అప్పారావు మాట్లాడుతూ జనసేన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు ప్రజలందరికీ మంచి పాలన అందించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నాము. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్రంలో అధికారమార్పిడి జరిగి మంచి ప్రభుత్వం వచ్చి మంచి పాలన జరిగి మంచి పనులు అందించాలని యాగం చేశాము. రాజశ్యామల యాగం చేయటం వల్ల మేమే కాకుండా సత్తెనపల్లి నియోజకవర్గంలో ప్రజలు సస్యశ్యామలంగా ఉండాలని చేశాము. గర్నేపూడి నుండి చేజర్ల వరకు పాదయాత్రలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. నేనిక్కడికి వచ్చేవరకు నా, నీ అని కొంతఉంది. నేను చేజర్ల గుడికి వచ్చి దర్శనం చేసుకున్న తర్వాత తర్వాత నా,నీ కంటే మనము అని బతకడంలోనే అర్థం ఉందని అనిపించింది. మనము అనేది వచ్చింది. స్వచ్ఛందంగా వాళ్ళంతట వాళ్లే వచ్చి, పూజ, కోలాట అన్ని కార్యక్రమాలలో సహకరించిన చేజర్ల, కుంకలగుంట గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు. చేజర్ల కపోతేశ్వర స్వామికి చేజర్ల ప్రజలకు రుణపడి ఉంటాను. చేజర్ల గుడికి వచ్చి దర్శనం చేసుకున్న తర్వాత ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి & నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జి సయ్యద్ జిలాని, కటకం అంకారావు గురజాల నియోజకవర్గ సమన్వయకర్త, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ గుంటూరు జిల్లా కార్యదర్శి నిశ్శంకర శ్రీనివాసరావు, జనసేన డెవలప్మెంట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు మండలనేని శ్రీనివాసరావు ఖాసిం సైదా ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి, మండల అధ్యక్షులు పొనపాల నరసయ్య రాత్లావత్ హనుమాన్ నాయక్ వేముల వెంకటేశ్వర్లు పల్నాడు జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, సత్తెనపల్లి పట్టణ ఏడో వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు బత్తుల కేశవ, సత్తనపల్లి మండల అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరరావు, నకరికల్లు మండల అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మి శ్రీనివాస్, ముప్పాళ్ళ మండల అధ్యక్షులు సిరిగిరి పవన్ కుమార్, రాజుపాలెం మండల అధ్యక్షులు తోట నరసయ్య, నరసరావుపేట జనసేన మండల ప్రధాన కార్యదర్శి మిరియాల సుబ్బమ్మ జనసేన మహిళ అధ్యక్షురాలు శివలీల ఉపాధ్యక్షురాలు నిర్మల మహిళ కార్యదర్శి శ్రావణి వీరమహిళా పద్మావతి, నరసరావుపేట నాయకులు బెల్లంకొండ అనీల్, సత్తెనపల్లి మండలం షేక్ రఫీ, చిలకా పూర్ణ, గంజి నాగరాజు, మాజీ ఎంపీటీసీ శివ, తోట రామాంజినేయులు, షేక్ కన్నా, సురేష్, ఏసుబాబు, రుద్రజడ ఆంజనేయులు, రుద్రజాడ బుల్లి అబ్బాయి, శేషు, పసుపులేటి వేంకటేశ్వర్లు, పోకల శ్రీను, షేక్ రఫీ, పసుపులేటి మురళి, నక్క వెంకటేశ్వర్లు, షేక్ మీరవలి, కొడమల శ్రీను, నామాల పుష్ప, గట్టు శ్రీదేవి, మెద్దెం మహాలక్ష్మి, అంకారావు, నాయకులు, వీర మహిళలు, తెలుగుదేశం పార్టీ, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.















SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 10 ఫిబ్రవరి 2024







## బత్తులకే మీ ఓటు – గోడ పత్రికల ప్రచురణ

శతఘ్ని న్యూస్: రాజానగరం: జనసేన, టిడిపి రాజానగరం నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన బత్తుల బలరామకృష్ణకి తమ అమూల్యమైన ఓటు పై గాజు గ్లాసు గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించ ప్రార్ధన అంటూ పెరుగు శ్రీనివాస్, శీర్ల శివ, తన్నీరు నాగేంద్ర, పెరుగు బాబి కలిసి రాజానగరం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో 10,000 గోడ పత్రికలను ప్రచురించడం జరుగుతుంది.

## జనం కోసం జనసేన మహాపాదయాత్ర




శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: రాజానగరం మండలం,రాధేయపాలెంగ్రామంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల కష్టాలు తెలుసుకుంటూ రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చి బత్తుల బలరామకృష్ణని గెలిపించి నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేద్దాం అని తెలియజేస్తూ జనసేన పార్టీ కరపత్రం, కీ చైన్, బ్యాడ్జ అందజేసిన జనసేన పార్టీ మహిళా సాధికార కమిటీ కో–ఆర్డినేటర్, నా సేన కోసం నా వంతు కమిటీ సభ్యురాలు శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి, వారి కుమార్తెలు వీరమహిళా సాధికార కమిటీ కో ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల ప్రత్యూష దేవి, వందనాంబిక. అనంతరం రాధేయపాలెం గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జనసేన నాయకులతో కలిసి జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ "జెండా ఆవిష్కరణ" చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనశ్రేణులు, వీరమహిళలు, జనసైనికులు భారీగా పాల్గొన్నారు.






## పలు కుటుంబాలను పరామర్శించిన చిలకం మధుసూదన రెడ్డి




శతఘ్ని న్యూస్: ధర్మవరం నియోజకవర్గం: ధర్మవరం పట్టణం 40వ వార్ గుట్టకింద పల్లికి చెందిన కానిస్టేబుల్ కురుబ గణేష్ 06-02-2024 వ తేదీన చిత్తూరు జిల్లా, పీలేరు నియోజకవర్గం, కె.వి పల్లి దగ్గర ఎర్రచందనం స్మగ్లర్ల దాడిలో వీరమరణం పొందడంతో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి అప్పుడు అందుబాటులో లేక శుక్రవారం గణేష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించి, మనోధైర్యం నింపి వారికి నేను, జనసేన పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అలాగే ధర్మవరం పట్టణం సాయి నగర్ కు చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు ఎన్న రమేష్ ఫిబ్రవరి 7వ తేదీన రాప్తాడు నియోజకవర్గం, కనగానపల్లి మండలం, తగరకుంట గ్రామంలో బంధువుల ఫంక్షన్ కు వెళ్లడంతో అదే గ్రామానికి చెందిన అబ్బాయి కెనాల్ లో కొట్టుకుని పోతుండగా ఆ అబ్బాయిని కాపాడాలని కెనాల్ లో దుంకి కాపాడే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు మృతి చెందడంతో శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో రమేష్ భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి 10 వేల రూపాయలను అంత్యక్రియల ఖర్చులకు అందజేసి, అలాగే అతి త్వరలో 5 లక్షల రూపాయల బీమా చెక్కును వచ్చే విధంగా కృషి చేస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ కౌన్సిలర్ వెంకటరెడ్డి, గుట్టకింద పల్లికి చెందిన వెంకటప్ప, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, ధర్మవరం రూరల్ మండల కన్వీనర్ డి. నాగ సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గొట్లురు జీవి, వొజ్జనప్ప, కార్యనిర్వాహణ కమిటీ సభ్యులు ప్యాదింది వెంకటేష్, కోటికి రామాంజి, కడపల సుధాకర్ రెడ్డి, టి. ప్రతాప్, కోల నాగార్జున, రమేష్, రాజేష్, చిలకం సుధాకర్ రెడ్డి, బాషా తదితరులు పాల్గొన్నారు.





శతఘ్ని న్యూస్
జీవితంలో ఏం జరిగిన జరగకపోయినా కాని
నేను అయితే ఏ ఆశయం తో అయితే పార్టీ పెట్టానో
దాని మీద ఆయితే నేను వెనుకడుగు వేయను
పవన్ కళ్యాణ్

పిఏసి ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారి సూచనల మేరకు
ఉచిత వీడియో ఎడిటింగ్ కోర్సు
జనసేన ఐటీ విభాగం ఆధ్వర్యంలో మరియు జన ముద్ర మీడియా టీం సౌజన్యంతో
మొబైల్ వీడియో ఎడిటింగ్ కోర్సులో శిక్షణ
మా మొబైల్ వీడియో ఎడిటింగ్ కోర్సులో,
మీరు సృజనాత్మకతతో కూడిన ప్రయాణాన్ని ప్రారంభిస్తారు.
మా నిపుణులైన అధ్యాపకులు ఈ క్రింది వాటి ద్వారా మీకు మార్గనిర్దేశం చేస్తారు:
సాఫ్ట్‌వేర్, దాని ఇంటర్‌ఫేస్ మరియు అవసరమైన tools తో పరిచయం చేస్తారు.
వీడియో ఎడిటింగ్ fundamentals తో పాటు వీడియో Importing, Cutting మరియు వీడియొ క్లిప్స్ Arranging నేర్పిస్తారు
Transitions మరియు Effects తో మీ వీడియోలను ఎలా మెరుగుపరచాలో నేర్పిస్తారు.
ఆడియో యొక్క ప్రాముఖ్యతను మరియు ఆడియో నాణ్యతను ఎలా సవరించాలో మరియు మెరుగుపరచాలో నేర్పిస్తారు.
మీ వీడియోలకు titles, text మరియు గ్రాఫిక్‌లను ఎలా జోడించాలో నేర్పిస్తారు.
చివరిగా మీ వీడియోలను ఎలా export మరియు publish చేయాలో మరియు వాటిని ఎలా షేర్ చేయాలో నేర్పిస్తారు
Multi-track Editing
Music and Sound
Filter Effects
జనసేనాని కి మద్దతుగా నిలబడాలని ఉందా?
అయితే కోర్సు లో రిజిస్టర్ అవ్వండి.
ఈ క్రింది ఉన్న క్యూర్ కోడ్ ని స్కాన్ చేసి వెంటనే ఫారం నింపండి
DESIGN FROM
https://janamudramedia.com/

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 10 ఫిబ్రవరి 2024






# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 10 ఫిబ్రవరి 2024













## లోకం మాధవి ఆధ్వర్యంలో భారీ ఎత్తున జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల నగర పంచాయతీ, జరజాపుపేట గ్రామంలో లోకం మాధవి పల్లె పల్లెకు జనసేన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జరజాపుపేట గ్రామానికి చెందిన మహిళలు లోకం మాధవిని ఘనంగా స్వాగతించారు. గ్రామంలోని ప్రతి ఇంటి ఇంటికితిరుగుతూ వచ్చే ఎన్నికల్లో జనసేన ప్రభుత్వానికి ఒక్క అవకాశం ఇవ్వాలని అలాగే వైసిపి ప్రభుత్వ పాలనకు చరమగీతం పాడాలని, పిలుపునిచ్చారు. జరజాపుపేట గ్రామంలో పర్యటిస్తున్న లోకం మాధవి దగ్గరికి అనేక సమస్యలు వచ్చాయి వాటిలో గ్రామంలో అధికంగా ఉన్న నీటి సమస్య, శుభ్రంగా లేని పారిశుద్ధ్యం,ఊరిలో దయనీయ స్థితిలో ఉన్న కాలువలు వలన ప్రజలు అవస్థలకి గురవుతున్న గ్రామస్థుల గురించి మాధవి దృష్టికి వచ్చాయి. రాష్ట్రంలో ప్రస్తుత అధికార పార్టీ నాయకులు చేస్తున్న అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, ఆడపడుచులపై జరుగుతున్న అరాచకాలు చూసి ఈ నీచపు ప్రభుత్వంపై విసుగు చెంది జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్దాంతాలు నచ్చి నెల్లిమర్ల నియోజకవర్గంలో శ్రీమతి లోకం మాధవి నిత్యం ప్రజా క్షేమం కోసం పాటు పడుతున్న విధానం నచ్చి జరజాపుపేట గ్రామంలో నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీమతి లోకం మాధవి గారి ఆధ్వర్యంలో సుమారు 300 మంది జనసేన పార్టీ తీర్థ పుచ్చుకున్నారు. పార్టీలో జాయిన్ అయిన మహిళలు మాట్లాడుతూ తాము ఎన్నో ఏళ్ల నుండి మాధవి సహాయ సహకారాలు, మంచి మనసు చూసి, పేదవాడు ఎప్పటికైనా పెద్దవాడు కావాలనే మనస్తత్వం ఉన్న ఆవిడని చూసి జనసేన పార్టీలోకి జాయిన్ అయినట్టు తెలియజేశారు. వీరందరికీ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీమతి లోకం మాధవి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల మండల యువ నాయకులు రవ్వ నాని మరియు తన అనుచరుగణం వారితో పాటు మద్దిల అప్పన్న, నల్లి దుర్గారావు, తమ్మిని చంద్ర మౌళి, మద్దిల నాగరాజు, పెడ్డపుడి రాంబాబు, బొడ్డు రమణ, మద్దిల(కృష్ణ) పెద్దయ స్వామి, కనకల అప్పారావు, కరుమంచి గోవింద్ పతివాడ శ్రీనివాస్ వాసు మరియు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో జనంలో జనసేన




శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం: రాజంపేట పట్టణంలో జనంలో జనసేన కార్యక్రమంలో భాగంగా సరస్వతీ పురం, కొలిమివీధి, బండ్రాళ్లవీధి, లలో జనసేన నాయకులు శింగంశెట్టి నరేంద్ర మరియు జనసైనికులు ఇంటింటికి ప్రచారం చేసి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ఎన్నికల గుర్తు " గాజు గ్లాస్ "ను వివరించి కరపత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను సేకరించి రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన పార్టీ ద్వారా పరిష్కారం చూపుతామని జనసేన నాయకులు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకులు కె.ప్రభాకర్ రాజుగారిని వారి నివాసంలో కలవడం వారిని యల్లటూరు శ్రీనివాసరాజు గారికి మద్దతు ఇవ్వమని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రభాకర్, పలుకూరి శంకర్, కె.ఆర్, కత్తిసుబ్బరాయుడు, వర్మ, హరి, చల్లాసుధ, సుబ్రహ్మణ్యం, కిష్టయ్య, అఫ్రోజ్, అబ్బిగారి గోపాల్, మౌల, భీమినేని రమేష్, శంకరరాజు, అన్నమయ్య, రఘు, కళ్యాణ్, రమేష్, దినేష్, మునిరాజ్, గాజుల శ్రీహరి, వీరమహిళలు శాంతకుమారి, కళావతి, సుప్రియ, అర్చన, విజయ, పద్మ, సుబ్బమ్మ, జయ, శివపార్వతి, మీనాక్షి, సుబ్బలక్ష్మి, లక్ష్మి దేవి, రత్నమ్మ, రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన-టీడీపీ పార్టీలకు ఓటు వేద్దాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం: పెండ్యాల శ్రీలత



శతఘ్ని న్యూస్: అనంతపురం, జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ మహిళా కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 26వ రోజు శుక్రవారం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని స్థానిక 33వ డివిజన్ నాయక్ నగర్ నందు పర్యటించి మహిళలతో మమేకమై స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షాలపై అనవసరమైన అపద్ధపు కేసులు పెడుతూ ప్రతిపక్షాల ప్రజా గొంతును నొక్కాలని చూస్తున్నాడని రాజ్యాంగ బద్ధంగా నిరసనలు తెలియజేసే అంగన్వాడి, ఆశా, డీఎస్సీ నిరుద్యోగులు, సర్పంచులు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజలు వారి భావ ప్రకటనను తెలియజేసే హక్కే లేకుండా చేశాడని ప్రజలంతా ఈ విషయాల్లి గమనించి జనసేన టీడీపీ ఉమ్మడి పార్టీలకు ఓటు వేసి ప్రభుత్వ స్థాపనకు తోడ్పడి ప్రజా స్వామ్యాన్ని కాపాడుకుందాం అన్నారు. వీటితో పాటు స్థానిక డివిజన్ లో మురుగుకాలువలు, మంచినీటి,వీధి దీపాల సమస్య,వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎస్పీ అజ్మీని మర్యాదపూర్వకంగా కలిసిన సందు పవన్



శతఘ్ని న్యూస్: గుడివాడ: కృష్ణా జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అద్నాన్ నయూమ్ అజ్మీ ని జనసేన నాయకులు సందు పవన్ ఆయన ఛాంబర్ లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. మొదటి సారి కలసినప్పటికీ ఎంతో ఆప్యాయంగా రిసీవ్ చేసుకున్న తీరు మమ్మల్ని ఆశ్చర్య పరిచింది. ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అజ్మీకి పుష్పగుచ్ఛం అందచేసి అభినందనలు తెలియజేయడం జరిగింది. జిల్లా పోలీస్ బాస్ గా తనవంతు సహాయ సహకారాలు మాకు ఎప్పుడూ అందిస్తామని ఆయన హామీ ఇవ్వడం కొండంత బలాన్నిచ్చింది. అని అదే విధంగా జిల్లాలో అన్యాయాన్ని గురవుతున్న ఆడబిడ్డలకు మహిళా చట్టాలతో కాకుండా చట్టపరమైన శిక్షలు విధించాలని గుడివాడ నియోజకవర్గ జనసేన నాయకులు సందు పవన్ కోరడమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తూము వెంకటరత్నం, నోబుల్ నాయుడు, నాగదాసి నవీన్ కుమార్, కాట్రు వంశీ, గుడివాడ సాయి, పాల్గొన్నారు.

## సత్తెనపల్లి నియోజకవర్గంలో బొర్రాకి ఎమ్మెల్యే టికెట్ రావాలి



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావుకి ఎమ్మెల్యే టికెట్ రావాలని సత్తనపల్లి రూరల్ మండలం అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు నకరికల్లు మండలంలోని చేజర్ల గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ కపోతేశ్వర స్వామి వారి ఆలయంలో 101 కొబ్బరికాయలను కొట్టారు. నియోజకవర్గంలో అప్పారావు చేసిన కార్యక్రమాలు ఆర్థిక సహాయాలు మరువలేనివని నాదెండ్ల నాగేశ్వరరావు అన్నారు. వారితో పాటు నియోజకవర్గ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు ఉన్నారు.

## జనసేనపార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్



శతఘ్ని న్యూస్: రాజోలు, జనసేనపార్టీ చిరుపవన్ సేవాసమితి ఉచిత వాటర్ ట్యాంకర్ వ్యవస్థాపకులు నామన నాగభూషణం సొంత ఖర్చులతో ట్రాక్టర్ డీజల్ మరియు డ్రైవర్ జీతంతో జనసేనపార్టీ చిరు పవన్ సేవాసమితి ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా శుక్రవారం సఖినేటిపల్లి చర్చిపేట మరియు స్టీమర్ రేవు ప్రాంత ప్రజలకు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న వారికి జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఉచిత త్రాగునీరు సరఫరా చేయడం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 10 ఫిబ్రవరి 2024







## పల్లె పథాన జనసేన

శతఘ్ని న్యూస్: ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం, కంచికచర్ల మండలంలోని కంచికచర్ల పట్టణం మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు సోదరుడు దేవినేని చంద్రశేఖర్ అకాలమరణం చెందడంతో, దేవినేని ఉమామహేశ్వరావు కుటుంబాన్ని వారి స్వగృహం నందు పరామర్శించి, చంద్రశేఖర్ భౌతికఖాయానికి నివాళులు అర్పించారు. సాయంత్రం పల్లె పథాన జనసేన కార్యక్రమంలో భాగంగా నందిగామ నియోజకవర్గం, వీరులపాడు మండలం, నందలూరు, తాటిగుమ్మి గ్రామాల్లో నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి పర్యటించడం జరిగింది. పర్యటనలో జనసైనికులు భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. గ్రామ పుర వీధుల్లో తిరుగుతుంటే ప్రజలు అనేక సమస్యలు రమాదేవి దృష్టికి తీసుకోచ్చారు. ఈ సందర్బంగా రమాదేవి మాట్లాడుతూ కుంటుపడిన అభివృద్ధి గురించి ప్రజలతో చర్చించన్నారు. తదుపరి స్థానిక సమస్యలపైన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తాటిగుమ్మి గ్రామంలో రమాదేవి అడుగుపెడుతుండగానే జై జనసేన అంటూ జనసైనికులు బైక్ ర్యాలీ నడుమ నినాదలతో హోరేత్తించారు. తాటిగుమ్మి గ్రామంలో మాట్లాడుతూ స్థానికంగా గ్రామంలో విద్యుత్ లైన్లు గ్రామ నడిబొడ్డు నుంచి వేయడం వలన పలువురు విద్యుత్ ప్రమాదాలకు గురవుతున్నారని అక్కడి నుంచి తొలగించి జనావాసాల నుంచి తొలగించాలని అలాగే బీసీ కాలనీలో ఉన్న మంచినీటి బావులను మరమ్మతులు చేయించాలని రమాదేవి ముందు తెలిపారు. ఇవే కాకుండా గ్రామానికి వెళ్లి వచ్చే రోడ్లు నరకప్రాయంగా ఉన్నాయని గర్భిణీ స్త్రీలు మార్గమధ్యంలోనే డెలివరీలో అవుతున్నాయని ఇంతటి దుర్మార్గమైనటువంటి పాలనను ఎప్పుడూ చూడలేదని ప్రజలు కన్నీటి పర్యంతరమయ్యారని త్వరలోనే వీటన్నిటికీ ముగింపు తీసుకొస్తానని రమాదేవి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరులపాడు మండల అధ్యక్షులు బేతపూడి జయరాజు, నందిగామ మండల అధ్యక్షులు కూడుపుగంటి రామారావు, తాటిగుమ్మి, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు ఊపెల్లి ఆనంద్, నందలూరు గ్రామ అధ్యక్షులు జూపూడి చిరంజీవి, పట్టణ ప్రధాన కార్యదర్శి తెప్పలి కోటేశ్వరరావు, సూర సత్యన్నారాయణ, పురంశెట్టి నాగేంద్ర, జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గిడ్డి సమక్షంలో భారీ చేరికలు

శతఘ్ని న్యూస్: పి గన్నవరం, సమిష్ఠ పడటంతోనే విజయం సాధ్యమవుతుందని జనసేన తెలుగుదేశం పార్టీల సారధ్యంలో పి.గన్నవరం నియోజకవర్గంలో ఇరు పార్టీల జెండాలను రెపరెపలాడించేందుకు గ్రామస్థాయి నుండి నియోజకవర్గం స్థాయి నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పి.గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గిడ్డి సత్యనారాయణ పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం జనసేన పార్టీ కార్యాలయం వద్ద జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న గిడ్డి సత్యనారాయణ ఈ పరిసయ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. పి.గన్నవరం మండల అధ్యక్షుడు సాధనాల శ్రీ వెంకట సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ పి.గన్నవరం మండలం ఊడిమూడి లంకలో జన్మించి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుకున్నానని జూనియర్ కళాశాల విద్యను పి. గన్నవరం అంబాజీపేట మండలంలో పూర్తి చేశానని అక్కడినుండి వేరే ప్రాంతాల్లో కోర్స్ పూర్తిచేసి అనంతరం పోలీస్ శాఖలు ఉద్యోగం చేశానని అన్నారు. నది వదివాహక ప్రాంతంలో ఉన్న ఊడిమూడి లంక ఏడాదికి రెండుసార్లు వర్షం వరద నీటితో నీటమునిగి బాహ్య ప్రపంచంతో రాకపోకలు లేక ఇబ్బందులు పదేవాలుమన్నారు.ఉద్యోగంలో స్థిరపడిన తర్వాత సొంత గ్రామానికి మండలానికి ఏదో చేయాలని తపనతో వారానికి రెండు రోజులు సొంత గ్రామానికి వచ్చి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తిగా తీసుకుని పవన్ స్ఫూర్తితో అనేక సేవా కార్యక్రమాలు చేసేవాడినని తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడంతో సమాజ సేవకు ఉద్యోగ బాధ్యతలు అడ్డు రావడంతో రాజకీయాల ద్వారా ప్రజా సేవ చేయాలని నిర్ణయించుకున్నానని సమాజానికి తన వంతుగా ఏదో చేయాలని తపనతో అడంబరమైన జీవితాన్ని కోట్ల రూపాయలు సంపాదన పక్కనపెట్టి జనసేన పార్టీని స్థాపించిన పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకున్ని ఈ ఎడారి జనవరి 31న ఉద్యోగానికి స్వచ్ఛంద విరమణ చేసి జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నానని సత్యనారాయణ తెలిపారు. ఈనెల 5 వ తేదీన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలిచి పి.గన్నవరం నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారని నాలుగున్నరెళ్ళుగా ఈ నియోజకవర్గానికి ఇంచార్జ్ లేకపోయినా జనసేన సైనికులు జనసేన పార్టీని అభివృద్ధి బాటలో తీసుకొచ్చారని స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఎంపీపీ తో పాటు గ్రామ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, ఎంపీటీసీలు,వార్డు సభ్యులు గెలిపించుకుని జనసేన పార్టీ గౌరవాన్ని ఉన్నత స్తితికి తీసుకెళ్లారని అభినందించారు. అనంతరం వైఎస్ఆర్ పార్టీ నుండి 250 మంది నక్క నరేష్, కోట వీర వెంకట సత్యనారాయణ, మల్లాడి గోపి ఆధ్వర్యంలో జనసేన పార్టీ పి.గన్నవరం నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి సత్యనారాయణ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాన్ని అణగదొక్కడానికి చూస్తే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది: పెంటేల బాలాజీ



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, ఆశావర్కర్లు న్యాయమైన తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్తుండగా అక్రమంగా నిర్బంధించి అరెస్టు చేయడం దారుణమని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ ఖండించారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం చేతకాక ముందస్తుగా నిర్బంధించడం దారుణమన్నారు. ఆశావర్కర్లు చేస్తున్న వెట్టి చాకిరికి ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ప్రజా ఉద్యమాన్ని అణగదొక్కడానికి చూస్తే ప్రజా క్షేత్రంలో భంగపాటు తప్పదన్నారు. ఆశా వర్కర్లు కనీస వేతనం, సెలవులు, మెటర్నటీ లీవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పనిభారం తగ్గించాలని తదితర కోర్కెలతో గత కొంతకాలంగా ఆందోళన చేస్తూ ప్రశాంతంగా ధర్నాకు వస్తున్న ఉద్యోగులను అరెస్టు చేసి శాంతిభద్రతల సమస్యగా చేయడం సరైందికాదని విమర్శించారు. సీఎం జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కారం కోసం వెళ్తుంటే ఆశాలను, నాయకులను అరెస్టులు చేయటం అప్రజాస్వామికమని, ఆశాల సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ మరియు చంద్రబాబు ఆశాలకు పూర్తి మద్దతుగా ఉన్నారని తెలుగుదేశం జనసేన ప్రభుత్వం ఏర్పడిన తరువాత వారికి న్యాయం చేస్తారని భరోసా ఇచ్చారు.

## ప్రజల ఆకాంక్షల మేరకు రానున్న ఎన్నికల్లో జనసేన-టీడీపీ కూటమి ఘన విజయం: పెంటేల బాలాజీ



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, రానున్న ఎన్నికల్లో జనసేన-టీడీపీ కూటమి ఘన విజయం సాధించాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ ఆకాంక్షించారు. పల్నాడు జిల్లా నకిరికల్లు మండలంలో ఉన్న చేజర్ల కపోత్వేశ్వరస్వామి దేవాలయంలో జనసేన పార్టీ సత్తెన పల్లి ఇన్‌చార్జి బోర్రా అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రాజశ్యామల మహా చండి యాగంలో బాలాజీ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా బాలాజీ మాట్లాడుతూ ప్రజలనుంచి జనసేన-టీడీపీ కూటమికి అపూర్వ ఆదరణ లభిస్తుందని, అన్ని రంగాల్లో వైఫల్యం చెందిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. సుపరిపాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, అటువంటి పాలన జనసేన-టీడీపీ ప్రభుత్వంలోనే సాధ్యమని ప్రజలు భావిస్తున్నట్లు వివరించారు. ప్రజల ఆకాంక్షల మేరకు రానున్న కాలంలో జనసేన-టీడీపీ కూటమి ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సెంట్రల్ ఆంధ్ర కో కన్వినర్ నిశ్శంకర శ్రీనివాస్, వీరిశెట్టి సుబ్బారావు, గురజాల నియోజకవర్గం సమన్వయకర్త కటకం అంకారావు, ఖాసీం, నాదెండ్ల మండల అధ్యక్షులు కొసన పిచ్చయ్య, గోపి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 10 ఫిబ్రవరి 2024







## బహిరంగ చర్చకు సిద్ధం

శతఘ్ని న్యూస్: ఏలూరులో రెడ్డి అప్పలనాయుడు ప్రతి ఒక్క సమస్యపై స్పందిస్తున్నారు. ఇది ఓర్వలేక అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు 6 వ డివిజన్ కార్పొరేటర్ సుంకర చంద్రశేఖర్ నిరాధారమైన ఆరోపణలు మా ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడుపై చేస్తున్నారని ఏలూరు జనసేన నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు నగిరెడ్డి కాశీ నరేష్, వీరంకి పండు మాట్లాడుతూ మా ఇంచార్జీ పై 6 వ డివిజన్ కార్పొరేటర్ సుంకర చంద్రశేఖర్ బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. జనసేన తెలుగుదేశం పార్టీల మీద అవాకులు చవాకులు పేలడం మానుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామని అన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో ప్రశాంతంగా ఇంట్లో పడుకున్నారా అని నిలదీశారు. మీకు కళ్ళు కనిపించడం లేదా..?? ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో వచ్చిన నిధులు ఏమైపోయాయి..?? మీరు ఏం అభివృద్ధి చేశారు..?? ఆళ్ళనాని గ్యారేజ్లో ప్యాచ్ వర్క్ చేశారా..?? ఈ నాలుగు సంవత్సరాలలో చాటుపర్రు రోడ్లోని ఫిలాస పేటలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని ఎన్నో సార్లు మీవద్ద మొరపెట్టుకున్నారు. మేము జనసేన పార్టీ తరఫున నిరశన చేస్తే మీరు రోడ్లు వేశారు. స్థానికులు ఎన్నోసార్లు రోడ్లకు అడ్డంగా పడుకుని నిరసన తెలియజేశారు కదా. మీ డివిజన్ కార్పొరేటర్ గా మీకు గుర్తు లేదా..?? అని ప్రశ్నించారు. ఆరోజున అక్కడ ఉన్న గుంతల్లో చేపలు వేసి మరీ మీకు తెలియజేశాము. మీకు మీ నాయకులకు కళ్ళు కనపడటం లేదా..?? శ్రీకృష్ణ దేవరాయ స్కూల్ దగ్గర ఈ శిలాఫలకాన్ని 2020 సంవత్సరంలో వేశారు. అంటే మీరు గెలిచి నాలుగు సంవత్సరాలు దాటింది. ఇప్పటివరకు ఆ రోడ్డుకు మరమ్మత్తును ఎందుకు చేయలేకపోయారు..?? కనీసం ఈ రోడ్డుకి ప్యాచ్ వర్క్ కూడా వేయలేకపోయారు. నిత్యం వేలాది మందితో రద్దీగా ఉండే ప్రాంతం ఇది. ఆ రోడ్డుని పట్టించుకున్న దాఖలాలు లేవు. అలాగే మీ డివిజన్లో మీ ఇంటి పక్క నుంచి ఇందిరమ్మకు కాలనీకి వెళ్లే రోడ్డుని మీరు వేయలేకపోయారు. దయచేసి ఆ రోడ్డుని మీరు చేయించుకోండి. ఈ ఐదు సంవత్సరాలలో కనీసం ఇది చేశామన్న గొప్పలైన మీరు చెప్పుకోవచ్చు. హనుమాన్ నగర్ శ్మశాన వాటికలో మొక్కలు మొలుస్తాయా అని అడుగుతున్నారు. మీరు గాని మీ నాయకులు గానీ ఎవరైనా ఈ శ్మశాన వాటికకు వచ్చి చూస్తే అక్కడి పరిస్థితులు ఇబ్బందులు మీకు తెలుస్తుంది. ఎవరైనా చనిపోతే నిల్చుని దహనం చేయడానికి కూడా వీలులేని పరిస్థితి, పూడ్చలేని పరిస్థితి ఏర్పడింది. అడవుల్లో మొక్కలు పెరిగినట్టుగా ఉన్నాయి అక్కడి మొక్కలు మీతో అక్కడి స్థానికులు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న మీరు పట్టించుకున్నారా. హనుమాన్ నగర్ లోని స్థలం కబ్జాకు గురైందని మీరు అడుగుతున్నారు. మీరు 2006లో నాయుడు సర్పంచ్ గా ఉన్నప్పుడు మీరు రాజకీయాల్లో లేరా..?? మీ నాని గారు ఎమ్మెల్యే కాదా..?? హనుమాన్ నగర్ కి మీరు ఈరోజు వస్తారా? రేపు వస్తారా? ఎప్పుడు వస్తారో రండి. బహిరంగ చర్చకు మేము సంసిద్ధం. అదే హనుమాన్ నగర్ స్మశానం దగ్గరికి రండి. ఇది 12 గ్రామాలకు చెందింది. పూర్వం ఊరు చివరలో ఉండేది. మా నాయుడు గారు ఎస్సిలు అందర్నీ కూర్చోబెట్టి ఈ స్థలాన్ని కేటాయించారు. మధ్యలో రోడ్డునీ వేయించారు. అందులో కొంత బీసీలకు కొంత ఎస్సీలకు కొంత కేటాయించారు. అప్పుడు అక్కడ ఉన్న గోడను మీ ప్రభుత్వమే కట్టారు కదా. ఆరోజు మీరు గాని మీ ఎమ్మెల్యే గాని నిద్రపోయారా..?? ఆ స్థలం కబ్జాకు గురైందని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు. శుభ్రంగా ఉండే ఎంతోమందికి ఉపయోగపడే ఫ్లాష్ సంస్థని కూలగొట్టింది మీ నాని గారు కాదా..?? ఈ ఘనత కూడా మీకే దక్కింది.. మీ 6వ డివిజన్లో భారీగా వసూలు చేస్తున్నారు. నీ ఒత్తిడిని నీ టార్చర్ని తట్టుకోలేక పిడుగుల గాంధీ అనే ఒక అతను సంవత్సరం క్రితం సూసైడ్ అటెంప్ట్ చేయాలనుకున్నారు. అప్పట్లో మీరు సెటిల్మెంట్ చేసుకోలేదా..?? మీ డివిజన్లో పంపు డిపాజిట్లు మీరు చెల్లించడం లేదు. మా ఉమ్మడి ప్రభుత్వం రాగానే అవన్నీ బయటకు తీస్తాము. మీ సంగతి తేలుస్తాము. మీరు అక్రమంగా పర్మిషన్లు ఇస్తున్నారు. ఇకనైనా మీరు మీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో బహిరంగంగా చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వెంకటాపురం పంచాయతీ అయి మూడేళ్లు అయింది. వెంకటాపురంలో గోదావరి జలాల నుండి మున్సిపల్ మంచినీటిని రప్పిస్తున్నామని వాగ్దానాలు చేశారు. అది ఈరోజుకి నెరవేర్చకపోవడం సిగ్గుచేటు. ఇప్పటికీ అశుద్ధ నీటిని తాగుతున్నారు అక్కడి ప్రజలు. దీని కారణంగా వాళ్లు అనేక రోగాలకు గురవుతున్నారు. ఎన్నిసార్లు మీకు మొరపెట్టుకున్న మీరు విన్నది లేదు పెట్టింది లేదు. కలుషితమైన నీరు వస్తుందని ఈ విషయం తెలిసిన రెడ్డి అప్పలనాయుడు గతంలో మాదేపల్లి ఇందిరమ్మ కాలనీ ఏరియాలో తాగునీరు సరైన మంచినీరు రావడంలేదని ఆ ప్రాంతంలో బావిని తవ్వించారు. ఈరోజుకి అక్కడి స్థానికులు బావినీటినే తాగుతున్నారు. అయినప్పటికీ మీకు బుద్ధి జ్ఞానం సిగ్గు మానం మర్యాద లేకుండా ప్రవర్తిస్తున్నారు. ఇటువంటి కార్యక్రమాల్ని చేయకుండా మీరు ప్రజల వద్దకు వెళ్ళి అబద్ధపు వాగ్దానాలు చేస్తున్నారు. ఈరోజు దానిమీద ప్రతిపక్షాలు మాట్లాడకుండా మీరు చేయగలరా..?? ఈ గోదావరి జలాల్నే మీరు తీసుకొస్తారా. అక్కడి స్థానిక ప్రజలకు మంచి నీటిని అందిస్తారా లేదా. లేదంటే మీ లెక్కలు బొక్కలు అన్నీ కూడా తేల్చడానికి మేము సిద్ధంగా ఉన్నాము. మీ యొక్క ప్రతి విషయం మా దగ్గర డేటా ఉందని మా పార్టీ అధికారం లోకి రాగానే మీ పని పడతామని మీరు ఏ విధంగా ఐతే అవినీతి చేశారో జనాలకు తెలియజేస్తామని ఈ సందర్భంగా మీడియా సమావేశంలో హెచ్చరించారు. మీడియా సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ గుప్తా, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, మీడియా ఇంచార్జీ జనసేన రవి, కోశాధికారి పైడి లక్ష్మణరావు, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, బోండా రాము నాయుడు, బుద్ధా నాగేశ్వరరావు, సత్యనారాయణ, బెజవాడ నాగభూషణం, గాయత్రీ తదితరులు పాల్గొన్నారు.

## పి.వికి భారతరత్న ప్రకటించడం ఆనందదాయకం: ఉప్పు వెంకటరత్తయ్య



శతఘ్ని న్యూస్: గుంటూరు, భారత మాజి ప్రధాన మంత్రి స్వర్గీయ పాములపర్తి వెంకట నరసింహారావుకి భారతరత్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రకటించటం ఆనందదాయకం అని జనసేన పార్టి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య హర్షం వ్యక్తంచేశారు. ఆరోజుల్లో మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం కొనసాగించి ఆర్థిక సంస్కరణలతో భారతదేశాన్ని పరిపాలించిన తీరు అమోఘం అనిర్వచనీయం అని అన్నారు. ఎక్కడో మారుమూల గ్రామాల్లో జన్మించిన నరసింహారావు శాసనసభ్యునిగాను, పార్లమెంటు సభ్యుడుగాను, రాష్ట్ర మంత్రి గాను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గాను, కేంద్ర మంత్రిగా వివిధ శాఖలను నిర్వర్తించి భారత ప్రధానమంత్రిగా అనేక కీలకమైన నిర్ణయాలతోటి భారత దేశం ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి నరసింహారావు అని వెంకటరత్తయ్య అన్నారు. బహుభాషా కోవిదుడుగా ఎనలేని కీర్తి ప్రతిష్టలు పొందిన మచ్చలేని రాజకీయ దురంధరుడు ఈ తెలుగు తేజం నరసింహారావు అని వెంకటరత్తయ్య శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## పల్నాడు పర్యటనలో గాదె వెంకటేశ్వరరావు

శతఘ్ని న్యూస్: మాచర్ల నియోజకవర్గంలోని దుర్గి మండలంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి గారు ఇరువురు, మొదట ధర్మవరం గ్రామంలో జనసెన పార్టీ జెండా అశేష జన సందోహంలో గ్రామంలో జెండా ఆవిష్కరణ చేసి, అనంతరం దుర్గి పట్టణంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. మంగాపురం తండాలోని గ్రామంలో జండా ఆవిష్కరణ చేసుకొని తదుపరి కంచరగుంట గ్రామంలో భారీ జన సందోహం సమక్షంలో బహిరంగ సభలో ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా కంచరగుంట గ్రామంలోని సుమారు 50 కుటుంబాలు జనసేన పార్టీలోకి చేరడం జరిగింది వారికి జిల్లా అధ్యక్షులు గాదె గారు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గంలోని దుర్గి మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాసరావు, వెల్దుర్తి మండల అధ్యక్షులు గంధం మల్లయ్య, రెంటచింతల మండల అధ్యక్షులు అంబటి నరసింహారావు, మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త బుసా రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి పులి హారి అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాద్ వినుకొండ నియోజకవర్గ సమన్వయకర్త కొంజేటి నాగ శ్రీనివాస్ రాయల్, గురజాల నియోజకవర్గంలోని జిల్లా కార్యదర్శి అంబటి మల్లీ, పిడుగురాళ్ల మండల అధ్యక్షులు కామిసెట్టీ రమేష్, దాచేపల్లి మండల అధ్యక్షులు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.







# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం


శనివారం, 10 ఫిబ్రవరి 2024

## బిటీ కళాశాలలో జగన్ రెడ్డికి పాలాభిషేకం ఎంతవరకూ సమంజసం?




శతఘ్ని న్యూస్: మదనపల్లె: బిటీ కళాశాలలో గురువారం ఎంపీ మిథున్ రెడ్డికి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వైసీపీ నాయకులు పాలాభిషేకం చేయడం ఎంత వరకు సమంజసం అని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి ఆధ్వర్యంలో సిపిఐ మురళి, ఆర్జె వెంకటేష్, జనసేన నాయకులు కార్యకర్తలు, వీరమహిళలతో కలసి ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ని ప్రశ్నించడం జరిగింది. ఈ సందర్భంగా గంగారపు రామదాస్ చౌదరి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలన, మాట, నడవడిక అంత కుట్ర పూరితమే అని ఎంపీ మిథున్ రెడ్డి గారు బిటీ కళాశాల ప్రభుత్వం పరం చేసేశామని ప్రజలని తప్పు దోవ పట్టించారు, డిగ్రీ కళాశాల ని ప్రభుత్వం పరం చేయకనే యూనివర్సిటీ చేసేశామని ప్రజలని, పూర్వ విద్యార్థులని, పత్రికాలోకాన్ని, రాజకీయా పార్టీలని మోసం చేస్తు, ఈ రోజు దుర్మార్గంగా పరమ పవిత్రమైన బెసెంట్ హాల్ లో ఎంపీ, సీఎం లకి పాలాభిషేకం చేయడం జనసేన పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఇది కేవలం ఎలక్షన్ కోసం మిథున్ రెడ్డి ఆడుతున్న నాటకమని, అంత పచ్చి మోసం అని, అబద్ధం అని, మదనపల్లి ప్రజానీకాన్ని, యావత్ ప్రపంచాన్ని మోసం చేస్తున్నరని దీనిని పెద్ద ఎత్తున జనసేన, తెలుగుదేశం, సిపిఐ పార్టీలు కలసి అందోళన చేస్తామని అవసరమైతే పవన్ కళ్యాణ్ గారికి, చంద్రబాబు నాయుడు గారికి దృష్టికి తీసుకొని వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఆర్జె వెంకటేష్, సిపిఐ మురళి, జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ సనా ఉల్లా, గజ్జల రెడ్డెప్ప, రూరల్ మండలం అధ్యక్షులు గ్రానైట్ బాబు, పట్టణం ప్రధాన కార్యదర్శి కావలి రెడ్డెమ్మ, సరోజ, పట్టణ సెక్రటరీ నాగవేణి, జంగాల గౌతమ్, గండికోట లోకేష్, రూరల్ మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర, కుమార్, లవన్న, రాజారెడ్డి, రూరల్ సెక్రటరీ జనార్దన్, నరేష్, విజయ్ కుమార్, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే గిరిజన ప్రజలు వైసీపీ చాప చుట్టేయ్యబోతున్నారు



శతఘ్ని న్యూస్: పాడేరు: చింతపల్లి లోతుగెడ్డ పంచాయితీ గ్రామాలైన లింగాల గుడి, పిసిరి మామిడి గ్రామస్తుల పిలుపు మేరకు జనసేన పార్టీ పాడేరు ఇన్చార్జ్ డా. గంగులయ్య ఆదేశాలతో ఆ గ్రామాలని సందర్శించిన జనసేన పార్టీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్లి సీతారామ్, మండల ఉపాధ్యక్షులు వంతల రాజారావు తదితర జనసైనికులు స్థానిక గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉల్లి సీతారామ్ మాట్లాడుతూ అనేక రంగాల్లో ఉన్న వివిధ ఉద్యోగులను, రైతులను, గిరిజన ప్రజలను మోసం చేసిన ప్రభుత్వ తీరుని ఇవాళ పాడేరు నియోజకవర్గం స్థాయిలో పర్యటిస్తూ ప్రతి గ్రామానికి గిరిజన రాజకీయచైతన్యం కలిగిస్తున్నామన్నారు. వైసీపీ నాయకులు కేవలం పదవులకోసమే జాతిని సైతం తాకట్టుపెట్టే వాళ్ళని అటువంటి రాజకీయాలు వాళ్ళకి సంపాదించుకోవడానికి సరిపోతాయమే కానీ గిరిజన ప్రజలను అభివృద్ధివైపు నడిపించేందుకు కాదన్నారు. వైసీపీ గిరిజన నాయకులపై మాకు ఎటువంటి ద్వేషం లేదని కానీ వాళ్ళు ఎంచుకున్న వైసీపీ పార్టీ విధానాలు అద్వాన్నంగా ఉన్నాయని అవి గిరిజన ప్రజలకు మేలు చేస్తాయని ఆశించడం వ్యర్థమన్నారు. వైసీపీ అధినేత ముఖ్యమంత్రి విధానం బాగోలేనప్పుడు స్థానిక నాయకులు మాత్రం ఏమి చేస్తారు సరెండర్ అయిపోయి బానిసత్వం వీర వినయం ప్రదర్శించడం తప్పా అన్నారు. కేవలం జనసేన పార్టీకి ఓటు వెయ్యమని మేమేమి ఎవరికి బలవంతం చెయ్యట్లేదని ఉన్నంతలో అసెంబ్లీలో గొంతెత్తి గిరిజన సమస్యలను చెప్పగలిగే నాయకుడిని ఎంచుకోవలన్నారు. మేము జనసేనపార్టీ ద్వారా ఈ మధ్యనే కొత్తపాకలు గ్రామాన్ని సందర్శించమని ఆ గ్రామంలో యువత, గ్రామస్తులు స్వచ్ఛందంగా వచ్చి జనసేనపార్టీ లో చేరారని బలవంతం చేస్తే ఓట్లు రావని అన్నారు చుట్టపు చూపుగా వచ్చే పార్టీలంటూ మాపై నిందలు వేయడం కాదు ఎమ్మెల్యే మేడం భాగ్యలక్ష్మి, వైసీపీ ఇన్చార్జ్ గారు విశేశ్వరరాజు చేతనైతే జనసేనపార్టీ ప్రభంజనాన్ని ఆపాలని సవాల్ చేసారు అలాగే మా పార్టీ చుట్టపు చూపు చూసే పార్టీ అన్నారు కదా ఇప్పుడు చెప్తున్నాం గిరిజన ప్రజలకు మా పార్టీ నిజంగానే చుట్టం. కానీ వైసీపీ పార్టీ మాత్రం గిరిజనులని తడిగుడ్డ తో గొంతు కోసే పార్టీ అంటూ ఎద్దేవా చేశారు త్వరలోనే ఎన్నికల్లో ని గిరిజన ప్రజలు చాప చుట్టేస్తారన్నారు.ఉపాధ్యక్షులు వంతల రాజారావు మాట్లాడుతూ పివిటిజి ప్రజలకు తీవ్ర ద్రోహం చేసిన పార్టీ వైసీపీ పార్టీ హక్కులు, చట్టాలు నిర్వీర్యం చేసి గిరిజన ప్రజలని మభ్యపెట్టడంలో ఏకైక పార్టీ అన్నారు.అలాగే అలాగే జన్ మన్ కార్యక్రమంలో పివిటిజి ప్రజల జీవన స్థితి తెలిపేందుకు రాష్ట్రపతి శ్రీమతి శ్రీ ద్రౌపది ముర్మ్ గారు ఒక విశ్లేషణ బృందాన్ని నియమిస్తే ఎక్కడ తమ అవినీతి బాగోతం బయటపడుతుందేమోనని పెయిడ్ ఆర్టిస్టులతో లేని పోనీ కల్లబొల్లి కబుర్లు ప్రధానమంత్రి గారితో చెప్పించారన్నారు. పంచాయితీ నిధులు దోచేసిన దొంగలు వైసీపీ నాయకులని ఇప్పటికి ఆంధ్రలో సర్పంచులు పరిస్తితి ఎలావుందో ప్రజలకి తెలుసన్నారు సగటు సర్పంచ్ కి నిధులు లేవు, విధులు లేవు, గ్రామాల్లో గౌరవం లేదు ఇది చాలదా వైసీపీ నిరంకుశ పాలనకు ఉదాహరణ అన్నారు. గిరిజనజాతి ద్రోహుల పార్టీ వైసీపీ గిరిజన నాయకులకు బుద్ది లేక వైసీపీ పార్టీలో కొనసాగుతున్నారు. అదే వారే గనక నిజాయితీగా గిరిజన ప్రజలకోసం ఆలోచన చేస్తే వైసీపీ బహిష్కరిస్తారన్నారు. ఈ సందర్భంగా లింగాల గుడి గ్రామస్తులు స్వచ్ఛందంగా పార్టీలో చేరారు వారికి జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారామ్, మండల ఉపాధ్యక్షులు వంతల రాజరావు పార్టీ కప్పి జనసేనపార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలు గిరిజన సాధికారతపై జనసేనాని ఆలోచన విధానం తెలియజేస్తూ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వంతల శేఖర్, అశోక్, గ్రామయువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుంతకల్ మున్సిపల్ కమిషనర్ మా గోడు వినేనా_ _ _?: వాసగిరి మణికంత



శతఘ్ని న్యూస్: గుంతకల్ పట్టణం నుండి ప్రముఖ పుణ్యక్షేత్రమైన కసాపురం, పత్తికొండ పరిసర ప్రాంతాలకు భారీ వాహనాలు వెళ్లాలంటే ఉపయోగపడేటువంటి రహదారి మరీ ముఖ్యంగా స్మశాన వాటిక, వాల్మీకి నగర్, పురాతన శివాలయానికి వెళ్లాల్సినటువంటి రైల్వే మోరి కింద ఉన్న ప్రధాన రహదారి మురికి కూపంగా మారి, మురుగునీరు సరిగా వెళ్లే మార్గం లేక అక్కడ నిలబడిన మురుగునీరు వల్ల నిత్యం వందలాదిమంది ప్రజలు అస్తవ్యస్తలు పడుతున్న ఆ మురుగునీరులో పడి గాయాల బారిన పడుతున్న ఎవరు పట్టించుకోవడం లేదు, అంతేకాకుండా అటు వైపు వెళ్లే రహదారిలో ఒక్క స్ట్రీట్ లైట్ కూడా లేకపోవడం వల్ల రాత్రిపూట ఆ పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు కూడా చేయడానికి తావిస్తోంది. గతంలో కూడా ఈ సమస్య గురించి అనేకసార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అప్పటికప్పుడు తూతూ మంత్రంగా తాత్కాలికంగా శుభ్రం చేయడం తప్ప. శాశ్వత పరిష్కారం చేయడం లేదు. కావున కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ అయినా తక్షణం వీధి దీపాలు మరియు పరిశుద్ధ సమస్యను తీర్చండి మహాప్రభో ప్రజల పక్షాన వాసగిరి మణికంఠ నిలదీశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమస్యను పరిష్కరించని పక్షాన జనసేన పార్టీనే చొరవ తీసుకొని శ్రమదానానికి పూనుకొని నిరసన వ్యక్తం చేస్తామని గట్టిగా హెచ్చరించారు. ఈ మురుగు నీరు వెళ్లే మార్గాన్ని పెద్ద ఎత్తున కాలనీవాసులు, జనసేన నాయకులు, జనసైనికులు సందర్శించి ఆ దీనస్థితిని చూసి ఆవేదన వ్యక్తం చేశారు.

## రక్తదానం చేసిన కనిగిరి జనసేన అధ్యక్షులు ఇండ్ల రమేష్

శతఘ్ని న్యూస్: కనిగిరి నియోజకవర్గం: కనిగిరి సంజీవని హాస్పిటల్ లో అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు అత్యవసరముగా రక్తం అవసరం అవటంతో స్థానిక కనిగిరి జనసేన పార్టీ ఆఫీస్ లో సంప్రదించగా.. అందుబాటులో వున్న కనిగిరి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు ఇండ్ల రమేష్ సకాలంలో రక్తం అందించి ప్రాణాలను కాపాడారు. ఈ సందర్భంగా ఆయనకు వారి బంధువులు కృతజ్ఞతలు తెలియచేసారు.

## ఆటో యూనియన్ సమావేశంలో పాల్గొన్న పితాని



శతఘ్ని న్యూస్: డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం ఐ.పోలవరం మండలం మురమళ్ళ గ్రామంలో నెలవారీ ఆటోయూనియన్ సమావేశంలో పాల్గొన్న జనసేన పార్టీ పిఎసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ. ఈ సమావేశంలో యూనియన్ సభ్యులందరూ పితానికి మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ సమావేశంలో పితాని బాలకృష్ణ వారితో మాట్లాడుతూ మన ప్రభుత్వంలో మీ యూనియన్ సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు.

# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

శనివారం, 10 ఫిబ్రవరి 2024




## జనసేన పార్టీలో చేరిన గంగిరెడ్ల కులస్తులు



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన గంగిరెడ్ల కులస్తులు రూరల్ మండల అధ్యక్షులు అడప ప్రసాద్ నియోజవర్గ అధికార ప్రతినిధి సజ్జ సుబ్బుల ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం జనసేన పార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. అనంతరం కుల నాయకులు సిహెచ్ కొండయ్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం బీసీలను అన్ని రకాలుగా మోసం చేసిందని రాబోయే జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ప్రభుత్వం బీసీల కష్టాల్ని తీర్చుతుందన్నారు.. గంగిరెడ్ల ఉన్నతికి బొలిశెట్టి శ్రీను హామీ ఇవ్వడం హర్షనీయమన్నారు. నియోజకవర్గం లోని 3000 మందికి పైగా గంగిరెడ్లు కులస్తులు ఉన్నారని వారిని జనసేన వైపు నడిపే బాధ్యత తీసుకుంటామని అన్నారు. అనంతరం బొలిశెట్టి శ్రీను మాట్లాడుతూ.. బీసీలకు అండగా అన్ని రకాలుగా వారి ఉన్నతికి కృషి చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మగ్గిపోతున్న పేద మధ్యతరగతి కుటుంబాల్లో వెలుగులు నిండాలంటే వైసీపీని ప్రజలు చిత్తుగా ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు వర్తనపల్లి కాశీ, నీలపాల దినేష్, మట్ట రామకృష్ణ, కేశవభట్ల విజయ్, బయనపాలేపు ముఖేష్, సండక రమణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇరువురికి బొలిశెట్టి ఆర్థిక సహాయం

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: ప్రజల కష్టాన్ని తెలుసుకొని సహాయం అందించాలి అని ముందు అడుగు వేయడంలో జనసేన పార్టీ బొలిశెట్టి శ్రీనివాస్ ఎప్పుడూ ముందు ఉంటారు. అనే దానికి మళ్ళీ నిదర్శనం. తాడేపల్లిగూడెం నియోజకవర్గ పెంటపాడు మండలం విప్పర్రు గ్రామానికి చెందిన బలిజ రాము ఇద్దరు కుమార్తెలు గంగభవాని(25), రమాదేవి(22) లకు ఇటీవల తాడేపల్లిగూడెం కొత్త బ్రిడ్జి మీద లారీ గుద్దడంతో భయంకరమైన ప్రమాదం జరిగిన విషయం తెలిసుకొని, ఆ ఆడబిడ్డల తండ్రి సామాన్య ఆటో డ్రైవర్ అవడంతో, పేదరికంతో ఇబ్బంది పడటం తెలియడంతో విప్పర్రు గ్రామ జనసేన ఆధ్వర్యంలో బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో విప్పరు మరియు తాడేపల్లిగూడెం జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



## 32వ వార్డు చలువతోటలో కళ్యాణ మండపానికి శంకుస్థాపన



శతఘ్ని న్యూస్: విశాఖ దక్షిణ నియోజకవర్గం: జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కంచలువతోటలో కళ్యాణ మండపం కావాలని స్థానిక ప్రజలు ఎప్పటినుంచో తనకు విజ్ఞప్తి చేస్తూ వస్తున్నారని కౌన్సిల్లో కూడా ఈ కళ్యాణ మండపం నిర్మాణానికి తాను ఎంతో పోరాటం చేశానని, చివరకు అది సాధించడం జరిగిందని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు తెలిపారు. జీవీఎంసీ 32వ వార్డు చలువతోటలో కళ్యాణ కళ్యాణ మండపం నిర్మాణానికి శుక్రవారం ఉదయం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే, మరియు స్థానిక 32 వార్డ్ కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కందుల నాగరాజు మాట్లాడుతూ చలువ తోట ప్రాంత ప్రజలకి ఈ కళ్యాణ మండపం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. స్థానిక ప్రజల కల సాకారం చేసేందుకు తాను ఎంతగానో శ్రమించినట్లు పేర్కొన్నారు. తాను పోరాడి సాధించినట్లు వెల్లడించారు. ఇక్కడ కళ్యాణ మండపం పూర్తయితే స్థానిక ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇది నిర్మాణ పనులు పూర్తిచేసుకుని త్వరలో ప్రజలకు అందుబాటులో రానున్నట్లు తెలిపారు. సుమారు రూ.80 లక్షల 78 వేల రూపాయల అంచనా వ్యయంతో ఈ కళ్యాణ మండపం నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ సిహెచ్ పార్వతి, కాంట్రాక్టర్ రత్నగిరి ఎంటర్ప్రైజెస్ వీరభద్రరావు, సిపిఐ నాయకులు బుజ్జి, అలాగే ఇ.అప్పారావు , లక్ష్మి, కుమారి, కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: నెల్లూరు సిటీ 54 డివిజన్ భగత్ సింగ్ కాలనీ నుంచి వీరమహిళా నాయకురాలు హసీనా ఆధ్వర్యంలో దాదాపుగా 150 మంది జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు నిర్మించిన టిడ్కో ఇళ్లను ఇప్పటికీ ఇవ్వడకపోవడంపై ప్రశ్నిస్తూ ఇక్కడికి వస్తున్న జనసేన నాయకులకు మద్దతు ఇవ్వండి. గళం వినిపించండి ప్రజల పక్షాన పక్షాన నిలబడడానికి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి గత మూడు నెలలుగా మైండ్ గేమ్స్ ఆడిన వైసీపీ నాయకులు నెల్లూరు నగరం నుంచి పరార్ అయిపోయారు. ఈ వైసీపీ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితి లేదు నెల్లూరు జిల్లాలో వైఎస్ఆర్సిపి పార్టీ ఖాళీ అవుతుంది. వైఎస్ఆర్సిపి పార్టీ నుంచి నెల్లూరు సిటీలో ఎవరు పోటీ చేస్తున్నారో ఇంకా ఎవరికి అర్థం కాని పరిస్థితి. ఎధినేత పవన్ కళ్యాణ్ చేస్తున్న కార్యక్రమాలతో ఎంతో ప్రజాదరణ జనసేన పార్టీ మద్దతు చేరింది. జరగనున్న ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీలు కలిసి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించబోతున్నాయి. ప్రజా శ్రేయస్సు కోసం అడుగులు పడనున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ జానీ బాషా, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, 54వ డివిజన్ జనసేన నాయకులు హసీనా, వినోద్, కుక్క ప్రభాకర్, సురేష్, శ్రీనివాసులు, జనసేన నాయకులు సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, ఏటూరి రవికుమార్, కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షుడు సుధా మాధవ్, వీర మహిళా నాయకురాలు హసీనా, కృష్ణవేణి, ప్రసన్న, సుభాషిని, ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.




## చొల్లంగి అమావాస్య అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, చొల్లంగి అమావాస్య సందర్భంగా తాళ్లరేవు మండలం చొల్లంగి గ్రామంలో పురాతన శ్రీ అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకుని అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని, అదే గ్రామంలో వేంచేసినటువంటి శ్రీ రాజరాజేశ్వరి సమేత సోమేశ్వరస్వామిని, శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న రాష్ట్ర జనసేనపార్టీ పిఏసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ. వీరివెంట అత్తిలి బాబురావు, దూడల స్వామి, సుంకర రామచంద్ర రావు, సానబోయిన వీరభద్రరావు, పితాని రాజు, కనకాల పెదబాబు, అంకన ఆంజనేయులు, వెలుగుబంట్ల సూరిబాబు, శ్రీపాదం వీరభద్రరావు, భద్రి రమా సత్యనారాయణ, పెన్నాడ శివ, సలాది రాజా, బండారు వెంకన్న బాబు, విత్తనాల రవితేజ, దూళ్ళ గంగాధరం, బూరెల చక్రధర్, కొప్పిశెట్టి వీరబాబు మొదలగువారు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 10 ఫిబ్రవరి 2024





## బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరికలు



శతఘ్ని న్యూస్: నర్సాపురం: జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు మరియు బొమ్మిడి నాయకర్ నాయకత్వానికి ఆకర్షితులై నరసాపురం నియోజకవర్గం మొగల్తూరు మండలం పెదపల్లవ పాలెంకు చెందిన అగ్నికుల క్షత్రియ సోదరులు వాటాల కృష్ణమూర్తి, వాటాల సుబ్బారావు, వాటాల సోమరాజు, వాతాడి వెంకటేశ్వర్లు, పెదవింగి గీగులుదాసు, కొల్లాటి శ్రీను, చింతా పెద్దిరాజు, పొన్నమండ మధు, అద్దంకి ప్రసాద్, కర్రి నాగేంద్ర, మోకా లక్ష్మణస్వామి, కొల్లాటి మోహనకృష్ణ, కొల్లాటి కృష్ణమోహన్, పొన్నమండ వడ్డికాసులు, అండ్రాజు శ్రీనుబాబు, కొల్లాటి సూర్య చంద్రరావు, మోకా రవికృష్ణ, వాతాడి వాసు, కొల్లాటి దుర్గరాజు, పెమ్మాడి రవి, కొల్లాటి శ్రీను, కొప్పాడి ఉత్తిరాజు, పొనుపోతు చంద్రశేఖర్ లు అలాగే దాదాపుగా 200 మంది నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి మొగల్తూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొల్లాటి గోపీకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ రోజు రోజుకి జనసేన పార్టీ బలం పెరుగుతుంది అనడానికి మీలాంటి వాళ్ళ ఆదరణ అని అన్నారు. అందరూ సమిష్టిగా కృషి చేసి జనసేన పార్టీ గులుపుకి కృషి చెయ్యాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోండి



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గంలోని మనుబోలు మండలం చెర్లోపల్లి గ్రామంలో శుక్రవారం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు పర్యటించి నాసిరక విత్తనాల వల్ల పంటలు నష్టపోయే పరిస్థితి. దానిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రజల చేత రెండుసార్లు ఓట్లు వేసుకొని గెలిచి వ్యవసాయ శాఖ మంత్రి తన సొంత నియోజకవర్గమైన సర్వేపల్లిలో 100 ఎకరాలకు పైబడి చెర్లోపల్లి గ్రామంలో నాసిరకం విత్తనాలు ఇవ్వడం వల్ల పంట పూర్తిగా దెబ్బతిని పంట చేతికి వచ్చే పరిస్థితి లేదు. మరి ఆ రైతులని, ఆ రైతు కుటుంబాల్ని ప్రభుత్వం గానీ, ప్రభుత్వ అధికారులు కానీ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో వచ్చి మీ ఆదుకుంటాం అని, నష్టపరిహారం ఇస్తామని చెప్పి హామీ ఇచ్చిన దాఖలు లేవు. వాళ్ళు ఈరోజు రైతులు మండల కార్యాలయాలు చుట్టూ, కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరగాలా రైతే ఎన్నుముక అటువంటి రైతు ఈరోజు ఆరుగాలం పండించే పంటకి నష్టం వాటిల్లి నాసిరకం విత్తనాలు వల్ల వాళ్లు పూర్తిగా కుటుంబాలు చిన్నబిన్నమయ్యేటువంటి పరిస్థితి. కాబట్టి తాము ఒకటే కోరుతున్నాయి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి గారిని దయచేసి మీ రాజకీయాలను పక్కనపెట్టి ఇక్కడ దెబ్బతిన్న పంటకి నష్టపరిహారం అందించే విధంగా మీరు అడుగులు ముందుకు వేసి రైతులకు ధైర్యం చెప్పి వాళ్ళ కుటుంబాలను ఆదుకోవాలి. అలా జరగని పక్షంలో ఆ రైతులకు అండగా నిలబడి జనసేన పార్టీ పోరాటం చేసి వాళ్ళకి న్యాయం జరిగేంతవరకు వాళ్లకి అండగా నిలబడతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మహిళా నాయకురాలు గుమినేని వాణి భవాని మనుబోలు మండల నాయకులు ఖాదర్ వలీ, జాకీర్, పవన్, కోటిరెడ్డి, స్థానిక టిడిపి నాయకులు అశోక్, జనసేన స్థానిక నాయకులు సుధాకర్, సుబ్రమణ్యం, ముత్తుకూరు మండల నాయకులు అశోక్, సుమన్, మురళి, వెంకటాచలం మండల కార్యదర్శి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే అతి పెద్ద ఫెయిల్యూర్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి

**ఊహించని ప్రజా వ్యతిరేకతతో ఓటమి అంచులో వైసీపీ ప్రభుత్వం**

**ముఖ్యమంత్రి మొహంలో ప్రస్ఫుటంగా ఓటమి ఛాయలు**

**వైసీపీ నమ్మకద్రోహాన్ని జీర్ణించుకోలేకపోతున్న దళితులు, ముస్లిం మైనారిటీలు, బీసీలు, కాపులు**

**ముఖ్యమంత్రి నుంచి కార్యకర్త వరకు ఆవహించిన పరాజయ నిర్వేదం**


**175 కి 175 నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా దొరకని హీన, దీన స్థితిలో వైసీపీ**

**పాలనంతా అరాచకం – అడుగుదూరంలో పరాజయం పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**




శతఘ్ని న్యూస్: గుంటూరు: తన అసమర్థ, అవగాహనా రాహిత్య, అరాచక పాలనతో దేశంలోనే అతిపెద్ద ఫెయిల్యూర్ ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతాడని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి విమర్శించారు. ప్రజలు ఎంతో నమ్మకంతో రికార్డు స్థాయి మెజారిటీ ఇచ్చినా పరిపాలన చేతకాక చేతులెత్తేసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాజకీయాల్లోనే ఒక చరిత్ర హీనుడిగా మిగిలిపోయాడంటూ ఆయన ఎద్దేవా చేశారు. 22వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో రూపొందించిన పాలనంతా అరాచకం – అడుగుదూరంలో పరాజయం పోస్టర్లను శుక్రవారం స్థానిక శ్రీనివాసరావుతోటలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ వైసిపి పాలనపై క్షేత్రస్థాయిలో ఊహించని ప్రజా వ్యతిరేకత నెలకొందన్నారు. దీంతో ముఖ్యమంత్రి నుంచి కార్యకర్త వరకు నిర్వేదంలో మునిగిపోయారన్నారు. ఓటమి తప్పదన్న వాస్తవాన్ని వైసీపీ నేతలు గ్రహించారన్నారు. మనసావాచా నమ్మి వెన్నంటి నడిచిన దళిత, ముస్లిం మైనారిటీ, బీసీ, కాపు వర్గాల జీవితాలను వైసీపీ చిన్నాభిన్నం చేసిందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి నమ్మకద్రోహాన్ని ఆయా వర్గాలు జీర్ణించుకోలేక పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 175 కి 175 అంటూ ఒకప్పుడు బీరాలు పోయిన వైసీపీ నేతలు ఇప్పుడు పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా దొరకని దీన, హీన స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ధ్వజమెత్తారు. కార్యకర్తల్లో కోల్పోయిన ధైర్యాన్ని నింపేందుకు కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృధా చేస్తూ సిద్ధం అంటూ రాష్ట్ర వ్యాప్తంగా బ్యానర్లు కట్టడం సిగ్గుచేటన్నారు. ఎంతగా మేకపోతు గాంభీర్యం ప్రదర్శించినా ముఖ్యమంత్రి మొహంలో ఓటమి ఛాయలు ప్రస్ఫుటంగా కనపడుతున్నాయన్నారు. ప్రజలు వైసీపీని రాష్ట్రం నుంచి తరిమేసేందుకు సంసిద్ధులై ఉన్నారన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, వ్యాపారులు, రోజువారీ కూలీలు ఇలా ప్రతీ ఒక్కరినీ, అన్ని వర్గాలను ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దగా చేసారని దుయ్యబట్టారు. తమ నియంతృత్వ పోకడలను ప్రశ్నిస్తే సామాన్యుల దగ్గర నుంచి ఉన్నతస్థాయి వ్యక్తుల వరకు వ్యవస్థల్ని అడ్డుపెట్టుకొని మానసిక, భౌతిక దాడులకు సైతం వైసీపీ నాయకులు పాల్పడటంపై ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయన్నారు. మరోవైపు గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలైన సీపీయస్ రద్దు, పోలవరం నిర్మాణం, మద్యపాననిషేధం, జాబ్ క్యాలెండర్ వంటి వాటిని వైసీపీ నెరవేర్చకపోవటాన్ని ప్రజలు మరచిపోలేదన్నారు. వైసీపీకి ఓటు వేసేందుకు ప్రజలు ఇష్టపడటం లేదన్నారు రానున్న ఎన్నికల్లో ప్రజల చేతుల్లో ఎదురయ్యే ఘోర పరాజయం నుంచి వైసీపీని ఏ శక్తి రక్షించలేదని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, టీడీపీ డివిజన్ అధ్యక్షుడు షేక్ నాగూర్, జనసేన డివిజన్ అధ్యక్షులు కొలసాని బాలకృష్ణ, గడ్డం రోశయ్య, నందూరి స్వామి, కోలా అంజి, బాలకృష్ణ, వడ్డె సుబ్బారావు, కోలా మల్లికార్జున, బాలు, ఉప్పుతల రాజు తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 10 ఫిబ్రవరి 2024




# కాకినాడ సిటి జనసేన ఆధ్వర్యంలో మేమూ సిద్ధమే



శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: నివాస యోగ్యమైన కాకినాడ నగరాన్ని ప్రజల స్థిర నివాసానికి పనికిరాకుండా చేయడంలో కుట్రలో భాగంగానే వైకాపా ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి సుమారు 28 వేల మందిని నగర బహిష్కరణ చేసి ఇళ్ళ స్థలాల పేరుతో ఊరు దాటించారని కాకినాడ సిటీ జనసేన పార్టీ ఇన్చార్జ్ ముత్తా శశిధర్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక మెయిన్ రోడ్డు సూపర్ బజార్ వద్ద జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి శివ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ.. కాకినాడ నగరంలో పన్నులు పేరుతో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే ద్వారంపూడి పరోక్ష పద్ధతిలో పీడిస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యాపార, వాణిజ్యపర సంస్థలకు ఇష్టారీతిన పన్నులు పెంచడమే కాకుండా ప్రతీ సంవత్సరం ఆస్తిపై పన్ను శాతాన్ని 15 శాతం పెంచడం దారుణం అన్నారు. అలాగే ప్రతి సంవత్సరం ఏప్రియల్ 1వ తేదిలోపు పన్నులు చెల్లింపు చేయకపోతే దానికి 2 శాతం పన్నుపై వడ్డీ వసూలు చేయడం రాష్ట్రంలో కాకినాడ నగరంలో మాత్రమే చూస్తున్నామని ఆరోపించారు. ప్రజలను, వ్యాపారస్తులకు ఇబ్బంది కలిగించే పాలన ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకు మేము సిద్ధమే అన్నారు. జన సేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి శివ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఆస్తిపన్ను, రిజిస్ట్రేషన్ ఫీజులు, ఇంటి పన్నులు వసూలు భరించలేక ప్రజలు అవస్థలు పడుతున్నారని వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఇదే విధానంగా ప్రజలను దోపిడికి గురి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆగడాలు అకృత్యాలు ప్రజలకు తెలిసే విధంగా జనసేన పార్టీ పీఏసీ సభ్యులు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపి జనసేన పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, జిల్లా కార్యదర్శి అట్ల సత్యనారాయణ, సిటీ ఉపాధ్యక్షుడు అడబాల సత్యన్నారాయణ, జనసేన నాయకులు ఆకుల శ్రీనివాస్, చోడిశెట్టి శ్రీమన్నారాయణ, చీకట్ల శ్రీనివాస్, మనోహర్ లాల్ గుప్తా, అడబాల రాజేంద్రప్రసాద్, మిరియాల హైమావతి తదితరులు ఉన్నారు.

## పేర్రాజుపేట ప్రాంతంలో మేము సిద్ధం కార్యక్రమం



శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో పేర్రాజుపేట ప్రాంతంలో విముక్తి కోలనీలనీ సందర్శన మరియు సిటి ఉపాధ్యక్షుడు అడబాల సత్యన్నారాయణ ఆధ్వర్యంలో మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధి అంటే ప్రజాక్షేత్రంలో ఉండి, ప్రజలకూ, ఆప్రాంతానికి ఏమి చేయాలి అన్న అవగాహన ఉండాలన్నారు. ప్రభుత్వంలో ఉండడం ఒకబాధ్యత అయితే కాకినాద అభివృద్ధిలో కూడా జనసేన బాధ్యత తీసుకోబోతోందన్నారు. ఈనాడు చూస్తే ఈ విముక్తి కాలనీ చుట్టుపక్కల ప్రాంతాన్ని ఒక డంపింగ్ యార్డు లాగ ఈప్రభుత్వం మార్చేసినదనీ, ఆనాడు 1978 సంవత్సరంలో మా నాయనమ్మగారు ఈ కోలనీలో ఆసుపత్రి కట్టించడం, ఆతరువాత ఏ.ఎం.జి వారు, పిమ్మట నాన్నగారు ముత్తా గోపాలక్రిష్ణ గారు ఈప్రాంతంలో అభివృద్ధి చేయడం జరిగిందన్నరు. తరువాత దీనిని అశ్రద్ద చేయడమే కాక దారుణమైన స్థితికి తేవడం హేయమని, వచ్చే ఎన్నికలు పూర్తయాకా జనసేన తరపున ఇక్కడున్న 150 కుటుంబాలకు నేడు మాట ఇస్తోందనీ దీనిని కాకినాడలోని జన్మభూమి పార్క్ & రాజా ట్యాంక్ లను మించిన అభివృద్ధిని ఇక్కడ చేసి చూపిస్తామన్నారు. మానవతా దృక్పధానికి అధికారం తోడైతే అద్భుతాలు సాధ్యం అని చెప్పిన పవన్ కళ్యాణ్ గారి ఆదేశంతో ఈ వై.సి.పి ప్రభుత్వ అరాచక పాలనపై యుద్ధనికి జనసేనపార్టీ సిద్ధం అన్నారు. రానున్నరోజులలో జనసేనపార్టీ ప్రతి ప్రాంతాన్నీ సందర్శించి ఆ ప్రాంతాన్ని ఏమెమి అభివృద్ధి చేయబోతామో చెపుతామనీ ముందుగా ఇక్కడనుండీ మొదలెట్టామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాశిరెడ్డి శివ, జిల్లా ప్రధాన సెక్రెటరీ తలాటం సత్య నాయకులు, జనసైనికులు మరియు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

